www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 26 జనవరి 2024
5
అన్నమయ్య



ముగ్గురు పిల్లలతో సహా తల్లి అదృశ్యం



భార్గవి, పిల్లలు (ఫైల్‌ఫోటో)

ప్రజాశక్తి-చిన్నమండెం

మండలంలోని కొత్తపల్లి గ్రామం శ్రీరామ్‌నగర్ కాలనీకి చెందిన భార్గవి(27) అనే మహిళ తన ముగ్గురు పిల్లలతో పాటు అదృశ్యమైనట్టుగా పోలీసులు తెలిపారు. భార్గవి తల్లి కృష్ణవేణి ఈ మేరకు గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు తెలిపిన మేరకు వివరాలిలావున్నాయి...భార్గవి, తన ముగ్గురు పిల్లలు రూపేష్ (7), చరిష్మా (5) నిష(3) చాకిబండ కుమ్మరిపల్లిలోని అత్తగారి ఇంటికి వెళుతున్నానని చెప్పి శ్రీరామ్‌నగర్ కాలనీలోని తన ఇంటి నుంచి ఈ నెల 23వ తేదీ సాయంత్రం మూడు గంటల సమయంలో బయలుదేరింది. శ్రీరామ్‌నగర్ కాలనీ నుంచి ఆటోలో వెళ్తూ ఉన్నప్పుడు చివరిసారిగా చూసినట్లుగా కృష్ణవేణి పేర్కొన్నారు. భార్గవి భర్త కువైట్‌లో ఉన్నారు. 23న అత్తగారింటికి చేరి అక్కడ తోడికోడలు, అత్తగారితో గొడవపడి, రాత్రి 7 గంటల సమయంలో అంగడికి వెళ్లి వస్తానని చెప్పి తిరిగి రాలేదు. ఈ సంఘటనపై కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

రీ సర్వేను వేగవంతం చేయాలి




సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్

ప్రజాశక్తి - రాయచోటి

జిల్లాలో చేపట్టిన రీ సర్వే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని ఇన్‌ఛార్జి కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సంబంధిత శాఖల కార్యదర్శులతో కలిసి కలెక్టర్లు, జెసిలతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్ రెడ్డి విజయవాడ సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి వివిధ అంశాలలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కార్యక్రమానికి రాయచోటి కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఇన్‌ఛార్జి కలెక్టర్ అహ్మద్ ఖాన్, డిఆర్ఒ సత్యనారాయణ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కొండయ్య, లాండ్ అండ్ సర్వే ఏడీ జయరాజ్, డ్వామా పీడీ మద్దిలేటి హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం ఇన్‌ఛార్జి కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మూడో దశ రీ సర్వే కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించారు. రీ సర్వే ప్రక్రియను గడువులోగా పూర్తి చేసేందుకు కచ్చితమైన ప్రణాళికను సిద్ధం చేసుకొని ముందుకు వెళ్లాలన్నారు. గ్రౌండ్ ట్రూతింగ్, గ్రౌండ్ వ్యాలిడేషన్, స్టోన్ ప్లాంటేషన్ తదితర పనులను ఆర్‌డిఒలు పరిశీలించాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన రెవెన్యూ అంశాలను కాల పరిమితిలోపు పరిష్కరించేందుకు ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని చేయాలన్నారు. గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికల్లో రక్తహీనత బాధితులను గుర్తించిన వారిలో హిమోగ్లోబిన్ శాతం పెంచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. తక్కువ బరువు ఉన్న పిల్లలపై ఐసిడిఎస్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంటింటికీ ఉచిత ఆరోగ్య సేవలు అందించేందుకు కృషి చేస్తుందని చెప్పారు. ఎఎన్‌ఎంలు, ఆశావర్కర్లు ప్రతి ఇంటిని సందర్శించి ఆరోగ్య పరీక్షలు చేయాలన్నారు. డాక్టర్లు ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు మంచి వైద్య సేవలు అందించచాలని పేర్కొన్నారు. జిల్లాలో జరుగుతున్న కులగణన కార్యక్రమాన్ని సంబంధిత అధికారులందరూ సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమానికి సంబంధించి జిల్లాలోని అన్ని కులాల ప్రజలందరూ పూర్తిగా సహకరించాలన్నారు. కులగణనపై టామ్ టామ్ వేయించడం, వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి తెలియజేయాలన్నారు. ఆరోగ్యశ్రీ యాప్ డౌన్లోడ్‌లో వంద శాతం పురోగతి సాధించాలన్నారు. ప్రతి ఒక్కరూ ఈ యాప్ డౌన్‌లోన్ చేసుకునే విధంగా ఎఎన్‌ఎంలు ఇంటింటికి వెళ్లి ఆరోగ్యశ్రీ యాప్ డౌన్లోడ్ చేసుకున్నారా లేదా అనేది పరిశీలించాలన్నారు. ఈ విషయంపై మెడికల్ ఆఫీసర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులుపాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం

- ఇన్‌ఛార్జి కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్



సీనియర్ ఓటర్లను సన్మానిస్తున్న ఇన్‌ఛార్జి కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, అధికారులు

ప్రజాశక్తి- రాయచోటి

ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం లాంటిదని, ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటరుగా నమోదు కావాలని ఇన్‌ఛార్జి కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ పిలుపునిచ్చారు. గురువారం రాయచోటి బంగ్లా వద్ద నున్న జూనియర్ కళాశాల మైదానంలో 14వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఓటరు చైతన్య అవగాహన ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీ కళాశాల మైదానం నుంచి బంగ్లా కూడలి, ఠాణా, డాక్టర్ బిఆర్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే కూడలి మీదుగా మాసాపేటలోని సాయి శుభ కల్యాణ మండపం వరకు నిర్వహించారు. అనంతరం కల్యాణ మండపంలో ఓటరుగా నమోదు కావాల్సిన ఆవశ్యకతపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓటు హక్కు రాజ్యాంగం కల్పించిన ఓ వరం అని, ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రతి సంవత్సరమూ జనవరి 25వ తేదీన ఓటు హక్కు పైనా, ప్రజా స్వామ్య వ్యవస్థపైనా ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కలిగించే విధంగా జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించారు. మరింత మంది యువ ఓటర్లను రాజకీయ ప్రక్రియలో పాల్గొనేలా ప్రోత్సహించేందుకు ఓటరు చైతన్య కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఐదేళ్ల మన భవిష్యత్తును నిర్ణయిం చుకునే అధికారం, మన సంక్షేమాన్ని గురించి ఎంచుకునే హక్కు, ముఖ్యంగా ఒక మంచి ప్రజాప్రతినిధిని ఎన్నుకునే బాధ్యత ఇవన్నీ ఓటు హక్కు ద్వారా సాధించేవే అన్నారు. నోటు కోసం, మద్యం కోసం ఓటు హక్కు దుర్వినియోగం 18 సంవత్సరాలు దాటిన యువతీ యువకులు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటరుగా దరఖాస్తు చేసుకొని నమోదు కావాలనీ ఓటు హక్కు, ప్రజా స్వామ్య వ్యవస్థపైనా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఆర్‌డిఒ రంగస్వామి మాట్లాడుతూ స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రజాస్వామ్యం బలపడాలంటే ఓటు కీలక పాత్ర పోషిస్తుందన్నారు. బాధ్యత కలిగిన పౌరుడిగా ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు అయి ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న వారందరి చేత ఓటరుగా నమోదు అవుతామని ఓటు హక్కును వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు. సందర్భంగా చాలా ఏళ్లుగా ఓటు హక్కును వినియోగించుకుంటున్న సీనియర్ సిటిజన్స్‌ను జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్, ఆర్‌డిఒ ఘనంగా సన్మానించారు. ఓటరుగా కొత్తగా నమోదైన యువ ఓటర్లకు ఎపిక్ కార్డులు అందజేశారు. ఓటరు జాబితాకు కృషిచేసిన బిఎల్‌ఒలు, సూపర్‌వైజర్లు, విఆర్‌ఒలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ ప్రేమంత్ కుమార్, ఎంఇఒ వెంకట శివారెడ్డి, సుధాకర్ రెడ్డి, సాయి కళాశాల యాజమాన్యం శ్రీనివాసరాజు, కళాశాల, పాఠశాలల విద్యార్థులు, సీనియర్ సిటిజన్స్, ప్రజలు పాల్గొన్నారు.

గణతంత్ర దినోత్సవ వేడుకలకు సర్వం సిద్ధం

- పోలీసు పరేడ్ మైదానం, కలెక్టరేట్ ముస్తాబు

ప్రజాశక్తి-రాయచోటి

75వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలకు స్థానిక పోలీసుపరేడ్ మైదానం ముస్తాబైంది. శుక్రవారం పోలీసు పరేడ్ మైదానంలో 75వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా కనుల పండువుగా ఉదయం 8.45 వేడుకలు ప్రారంభం అవుతాయి. ఈ వేడుకలలో ముఖ్యఅతిథిచే జాతీయ పతాకం ఆవిష్కరణ, పోలీసుల కవాతు మార్చ్ ఫాస్ట్, ప్రజలకు కలెక్టర్ సందేశం, పోలీసు జాగిలాల విన్యాసాలు, జిల్లా ప్రగతిని చాటే శకటాల ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు, ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల ఎగ్జిబిషన్ స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఇన్‌ఛార్జి కలెక్టర్, ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసు పరేడ్ మైదానంలో వేడుకలకు పక్కాగా ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని కూడా రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరణ చేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొనే అధికారులు, సిబ్బంది సమన్వయంతో వేడుకలను విజయవంతం చేయాలని ఇన్‌ఛార్జి కలెక్టర్ పర్మాన్ అహ్మద్‌ఖాన్ కోరారు.



విద్యుత్ కాంతుల్లో విరాజిల్లుతున్న కలెక్టరేట్



గణతంత్ర వేడుకలకు ముస్తాబైన పోలీసు పరేడ్ గ్రౌండ్

28 నుంచి జాతీయ స్థాయి కబడ్డీ పోటీలు : డిఇఒ



మాట్లాడుతున్న జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీరాం పురుషోత్తం

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

ఈ నెల 28వ తేదీ నుంచి ఫిబ్రవరి ఒకటవ తేదీ వరకు పట్టణంలోని ఇన్ఫాంట్ జీసస్ హైస్కూల్‌లో స్కూల్ గేమ్స్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న అండర్-14 బాలికల 67వ జాతీయ స్థాయి కబడ్డీ పోటీలను విజయవంతం చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీరాం పురుషోత్తం, ఆర్‌ఐపి భానుమూర్తి రాజు తెలిపారు. పోటీలకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించేందుకు వారు గురువారం క్రీడా మైదానంతో పాటు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ స్థాయి కబడ్డీ పోటీలు రాజంపేటలో నిర్వహిస్తుండటం గర్వకారణమని తెలిపారు. గతంలో జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించిన అనుభవంతో ఈ పోటీలను సమర్థవంతంగా నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ పోటీలలో దేశ వ్యాప్తంగా 27 యూనిట్లు, 324 మంది క్రీడాకారులు పాల్గొననున్నట్లు తెలిపారు. క్రీడాకారులకు జడ్పీ బాలికల పాఠశాల ఇంటిగ్రేటెడ్ బిసి హాస్టల్, ఇన్ఫాంట్ జీసస్ హైస్కూల్ వసతి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. క్రీడాకారులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా ఉత్తర, దక్షిణ భారత ఆహారాన్ని అందజేస్తున్నట్లు తెలిపారు. హెల్త్ క్యాంపు, శానిటేషన్ కమిటీలు ఏర్పాటు చేశామని, వారి వారి కమిటీల బాధ్యతలను వారు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. జట్లతోపాటు విచ్చేసే అధికారులకు లాడ్జీలలో 40 గదులు ఏర్పాటు చేశామని, ఈ పోటీలకు ముఖ్య అతిథులుగా విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, సెక్రటరీ సురేష్ కుమార్ హాజరవుతారని పేర్కొన్నారు. 27వ తేదీ సాయంత్రం రాజంపేట పట్టణంలో క్రీడాకారులతో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో డివైఇఒ వరలక్ష్మి, ఎస్‌జిఎఫ్ కార్యదర్శి వసంత పాల్గొన్నారు.



టిడిపి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న కిషోర్ కుమార్‌రెడ్డి

టిడిపిలో 60 కుటుంబాలు చేరిక

ప్రజాశక్తి-పీలేరు

పీలేరులో వైసిపికి భారీ షాక్ తగిలింది. నియోజకవర్గంలో వైసిపి నుండి భారీగా వరుస వలసలు మొదలయ్యాయి. గురువారం పీలేరు మండలం, వేపుల బైలు గ్రామం నుంచి 60 కుటుంబాలు టిడిపిలో చేరాయి. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి వారికి టిడిపి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో టిడిపిలోకి వస్తున్న వరుస వలసలతో వైసిపి నాయకుల వెన్నులో వణుకు పుట్టిందన్నారు. రాష్ట్ర ప్రజలు తెలుగుదేశం పార్టీకి వచ్చే ఎన్నికల్లో విజయాన్ని అందించి చంద్రబాబును ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారని, ఇక వైసిపి ప్రభుత్వానికి ఇవి ఆఖరి ఎన్నికలని పేర్కొన్నారు. పీలేరు నియోజకవర్గంలో ఓటర్లు నల్లారి కుటుంబం చేసిన అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన చూసి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.

ఉపయోగంలో లేని చెక్కులు దహనం

- జిల్లా ఖజానా అధికారి సయ్యద్ మహబూబ్

ప్రజాశక్తి - రాయచోటి

ఖజానా అధికారి పరిధిలోని 8 ఉప ఖజానా కార్యాలయాల్లో ఉపయోగంలో లేని చెక్కుబుక్కులను దహనం చేసినట్లుగా జిల్లా ఖజానా అధికారి సయ్యద్ మహబూబ్ ఒక ప్రకటనలో తెలిపారు. జెసి ఆదేశాల మేరకు జిల్లా రెవెన్యూ అధికారి సత్యనారాయణ పర్యవేక్షణలో ఉపయోగంలో లేని 4,380 చెక్కు బుక్కులు దహనం చేసినట్లు తెలిపారు. జీఎం నెంబర్ 135 ఆర్థిక శాఖ వారి ప్రకారం స్ట్రాంగ్ రూములోని వస్తువులు, చెక్కుబుక్కులకు సంబంధించి జెసి ఆధ్వర్యంలో 10 మంది జిల్లా స్థాయి అధికారులతో కమిటీ ఏర్పాటు చేసి సమీక్షించారన్నారు. కమిటీ తీసుకున్న నిర్ణయం ప్రకారం ఉపయోగంలో లేని చెక్కుబుక్కులను ఎఎస్‌పి, జిల్లా రెవెన్యూ అధికారి, జిల్లా రిజిస్టర్, జిల్లా అగ్నిమాపక దళ అధికారి, జిల్లా ఖజానా అధికారి వారి ఆధ్వర్యంలో 8 ఉప ఖజానా అధికారుల సమక్షంలో చెక్కుబుక్కులను దహనం చేసినట్లు జిల్లా ఖజానా అధికారి తెలిపారు. కార్యక్రమంలో సహాయ ఖజానా అధికారి ఎం ఖాదర్ వలీ, జిల్లా ఖజానా కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



చెక్కులను దహనం చేస్తున్న అధికారులు

పాలిటెక్నిక్ ఫలితాల్లో 'శ్రీసాయి' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - రాయచోటి

స్థానిక మాసాపేట శ్రీసాయి పాలిటెక్నిక్ విద్యార్థులు మొదటి సంవత్సరం పాలిటెక్నిక్ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనపరిచి అత్యధిక ఉత్తీర్ణత శాతం సాధించారని శ్రీ సాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.సుధాకర్ రెడ్డి గురువారం తెలపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్ట్రానిక్స్ విభాగం నుంచి డి.అఫ్రీన్ 99.8 శాతంతో మొదటి ర్యాంకు పి. పూజిత 96.1 శాతంతో రెండవ ర్యాంకు పి.షాలిని 94.6 శాతంతో మూడవ ర్యాంక్, ఎలక్ట్రికల్ విభాగం నుంచి డి.ఆర్. హిమ వర్షిత 93.1శాతంతో మొదటి ర్యాంకు సాధజంచారని చెప్పారు. డి.శ్రీలత 89.4 శాతంతో రెండవ ర్యాంకు, ఆర్.ధనాంజి 89.3 శాతంతో మూడవ ర్యాంక్, సివిల్ విభాగం నుంచి టి.సోమశేఖర్ రెడ్డి 80.1 శాతంతో మొదటి ర్యాంకు. డి.మనోజ్ కుమార్ 79 శాతంతో రెండవ ర్యాంకు , మెకానిక్ విభాగం నుంచి ఎస్.ఖాదర్ వల్లి 78 శాతంతో మొదటి ర్యాంకు ఎస్. మస్తాన్ 76శాతంతో రెండవ ర్యాంకు సాధించారని వివరించారు. ప్రతిభ కనపరిచిన విద్యార్థులను, ఫలితాల సాధనలో భాగమైన అధ్యాపకులను అభినందించారు. ప్రతి విభాగానికి సమానమైన ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఉన్నాయని, ప్రతి ఒక్కరికి ఉద్యోగ ఉపాధి భరోసా కల్పించడానికి మౌలిక వసతులు కల్పిస్తున్నామని వివరించారు. వీరిని ఆదర్శంగా తీసుకుని మిగిలిన విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని దిశానిర్దేశం చేశారు. ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకుని అంకితభావంతో కృషి చేయాలని, క్రమశిక్షణతో ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థానాన్ని అధిరోహించాలని సూచించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.బాలాజీ పాలిటెక్నిక్ విభాగపు ఇన్‌ఛార్జి వి.ప్రతాప్‌రావు, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు అభినందించారు.


చంద్రబాబు బహిరంగ సభ ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి-పీలేరు

పీలేరులో ఈ నెల 27న తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు చేపట్టే రా కదలిరా సభా వేదిక ఏర్పాటు పనులను గురువారం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి పరిశీలించారు. రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో పీలేరులో శనివారం జరిగే బహిరంగ సభ ఏర్పాటు పనులను కిషోర్‌తో కలసి టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు శ్రీనివాసులురెడ్డి, పుంగనూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి చల్లా రామచంద్రారెడ్డి, జనసేన పార్టీ రాయలసీమ కన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి పరిశీలించారు. యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని టిడిపి శ్రేణులను సూచించారు. కార్యక్రమంలో కలకడ, పీలేరు టిడిపి నాయకులు, కార్యకర్తలు, నల్లారి అభిమానులు పాల్గొన్నారు.



చంద్రబాబు సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న టిడిపి నాయకులు



సెమినార్‌లో మాట్లాడుతున్న నూర్ మహమ్మద్

యుఇసిడబ్ల్యుయు 2వ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి- రాయచోటి

ఈ నెల 28న నెల్లూరు జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రెండవ రాష్ట్ర మహాసభలు నిర్వహించనున్నామని, విజయవంతం చేయాలని డిస్కం అధ్యక్షులు కె.సుబ్రహ్మణ్యం రాజు తెలిపారు. గురువారం స్థానిక విద్యుత్ కార్యాలయం ఆవరణంలో పోస్టర్లు, కరపత్రాలను విడుదల చేశారు. జిల్లాలోని విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు, ఉద్యోగులు పాల్గొని మహాసభను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు, నగేష్ గౌడ్, శ్రీనివాసులు రెడ్డి, ఉపాధ్యక్షులు రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఎ.వి. రమణ, ముస్తక్ అహ్మద్, చెంచయ్య, బాబ్జి,కార్మికుల ఉద్యోగులు పాల్గొన్నారు.

'మిట్స్'లో జాతీయ స్థాయి సెమినార్

ప్రజాశక్తి-మదనపల్లి

మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో మూడోరోజుల పాటు జాతీయ స్థాయిలో సెమినార్ నిర్వహించినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. రీసెంట్ ట్రెండ్స్ అండ్ ఛాలెంజస్ ఇన్ విఎల్‌ఎస్‌ఐ సర్క్యూట్ డివైసెస్ అండ్ ఆర్కిటెక్చర్‌పై వర్క్‌షాప్‌ను నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్.కె.అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ నూర్ మహమ్మద్ మాట్లాడుతూ సెమీకండక్టర్ సెక్టార్ కోసం విఎల్‌ఎస్‌ఐ సర్క్యూట్‌లు, పరికరాలు, ఆర్కిటెక్చర్‌ల ప్రాముఖ్యతను గుర్తించడానికి ఒక ఎక్స్‌పోజర్‌ను అందించే లక్ష్యంతో ఈ సెమినార్‌ను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఆధునిక యుగంలో తక్కువ పవర్ విఎల్‌ఎస్‌ఐ సర్క్యూట్‌ల ప్రాముఖ్యతను, సర్క్యూట్‌లలో డైనమిక్ పవర్, స్టాటిక్ పవర్ డిస్సిపేషన్‌ల కీలక సవాళ్లను ఇందులో వివరించామని పేర్కొన్నారు. ప్రస్తుతం విఎల్‌ఎస్‌ఐపై అనేక పరిశోధనలు జరుగుతున్నాయని తెలిపారు. మైక్రోచిప్ లేదా ఐసి అని కూడా పిలువబడే ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్ అనేది ట్రాన్సిస్టర్‌లు, రెసిస్టర్‌లు, కెపాసిటర్‌లు వంటి బహుళ ఇంటర్‌కనెక్టెడ్ ఎలక్ట్రానిక్ భాగాలతో రూపొందించబడిన చిన్న ఎలక్ట్రానిక్ పరికరం అని, ఈ భాగాలు సెమీకండక్టర్ పదార్థం యొక్క చిన్న ముక్కపై చెక్కబడి ఉంటాయని పేర్కొన్నారు. వీటిపై అవగహన పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రామనాథన్, విభాగాధిపతి డాక్టర్ రాజశేఖరన్ పాల్గొన్నారు.



సెమినార్‌లో మాట్లాడుతున్న నూర్ మహమ్మద్



మసాలాల తయారీ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, మహిళలు

మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని ఎస్‌పి కార్యాలయానికి ఎదురుగా మెప్మా ఆధ్వర్యంలో అనురాధ అనే మహిళ రూ.2 లక్షల రుణం పొంది ఏర్పాటు చేసిన మసాలాల తయారీ కేంద్రాన్ని మున్సిపల్ చైర్మన్ ఫయాజ్‌బాష, వైస్ చైర్మన్ ఫయాజర్ రెహమాన్, కౌన్సిలర్లు, అధికారులతో కలసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని ఆకాంక్షించారు.

విద్యార్థులకు ప్రజ్ఞా వికాసం పరీక్షలు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

ప్రజ్ఞా వికాసం పరీక్షలను ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని డిఇఒ శ్రీరాం పురుషోత్తం, ఆర్‌ఐపి భానుమూర్తి రాజు తెలిపారు. పట్టణంలో స్థానిక ఇన్‌ఫెంట్ స్కూల్‌లో ఎస్‌ఎఫ్‌ఐ, యుటిఎఫ్ ప్రజ్ఞా వికాసం పరీక్ష కరపత్రాలను గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోరాట పటిమ ఎన్న విద్యార్థి, ఉపాధ్యాయ సంఘాలు విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ఇలాంటి ప్రజ్ఞ వికాసం పరీక్షలు నిర్వహించడం స్ఫూర్తిదాయకమన్నారు. భవిష్యత్తులో ఎస్‌ఎఫ్‌ఐ, యుటిఎఫ్ సంఘాలు పోరాటాలే కాకుండా ఇలాంటి పోటీ పరీక్షలు మరిన్ని నిర్వహించాలని, ప్రతి ఒక్క విద్యార్థి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతిభ కనబరచాలని పేర్కొన్నారు. విద్యార్థుల, ఉపాధ్యాయ సమస్యలపై రాజలేని పోరాటం చేస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ, యుటిఎఫ్ విద్యారంగ అభివృద్ధి కోసం పోరాటాలు కాకుండా అనేక సూచనలు, ప్రత్యామ్నాయ విధానాలు సూచిస్తున్నాయని కొనియాడారు. పదవ తరగతి విద్యార్థులను చదువుల్లో ప్రోత్సహించేందుకు ప్రజ్ఞ వికాసం పరీక్ష నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ, ప్రయివేటు యాజమాన్యాలు, ప్రధానోపాధ్యాయులు సహకరించి విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొనేలా సహకరించాలని తెలిపారు. కార్యక్రమంలో రాజంపేట, నందలూరు మండల విద్యా శాఖ అధికారులు సుబ్బరాయుడు, నాగ సుబ్బయ్య, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి నరసింహ, జిల్లా కమిటీ సభ్యులు జస్వంత్, ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు చంగయ్య, సుమంత్, గౌరీ శంకర్ పాల్గొన్నారు.



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న డిఇఒ శ్రీరాం పురుషోత్తం



పతకాలు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న కరస్పాండెంట్

తేక్వాండోలో ప్రతిభ చాటిన విద్యార్థులు

ప్రజాశక్తి-నందలూరు

నంద్యాలలోని ఇండోర్ స్టేడియంలో ఈనెల 20, 21వ తేదీలలో జరిగిన రాష్ట్రస్థాయి 37వ సబ్ జూనియర్స్, తేక్వాండో, కరాటే ఛాంపియన్‌షిప్ పోటీలలో మండల కేంద్రంలోని విస్‌డమ్ స్కూల్ విద్యార్థులు ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచి ప్రతిభ చాటారని పాఠశాల కరస్పాండెంట్ వలినిరాధ పేర్కొన్నారు. వలిమి మనోజ్ఞ సాయి సిల్వర్ మెడల్, నిర్వాన్ నందన్, ఎస్ మోక్షిత్, పి శ్రీనివాసులు, శ్రీరూప, ఎస్ మౌలా వివిధ కేటగిరీలో విజయం సాధించి మెడల్స్, సర్టిఫికెట్ లు అందుకొన్నారని చెప్పారు. ప్రతిభ చాటిన ఎస్‌ఐ మహమ్మద్ అబ్దుల్‌జహీర్ అభినందించారని అన్నారు. అనంతరం ఎస్క్మి మాట్లాడుతూ విద్యార్థులకు ఇటువంటి క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వం, క్రమశిక్షణ అలవడుతాయని అన్నారు. భవిష్యత్తులో వీరు రాష్ట్ర, జాతీయ స్థాయిలో మరిన్నీ పథకాలు పొందాలని అన్నారు. కార్యక్ర మంలో సీనియర్ కోచ్ వి.సుధాకర్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కార్యకర్తకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-ములకలచెరువు



ఆర్థిక సాయం అందిస్తున్న జయచంద్రారెడ్డి

పిటిఎం మండలం లోని టి.సదుం గ్రామం కస్పాలో రోడ్డు ప్రమాదంలో గాయపడిన టిడిపి కార్యకర్త చింత మాను శ్రీనివా సులు కు టిడిపి నాయ కులు జయ చంద్రారెడ్డి పదివేల రూపా యలు ఆర్థిక సాయం అందించారు. 27న పీలేరులో టిడిపి అధ్య క్షులు చంద్రబాబును బహిరంగసభకు ఆహ్వానిం చుటకు గ్రామంలో పర్యటిస్తున్న జయచంద్రరెడ్డి శ్రీనివాసులును పరామర్శించి, ధైర్యం చెప్పారు. త్వరలో కోలుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమాలలో మాజీ సర్పంచ్ మస్తాన్, మార్కిరి ఆంజనే యరెడ్డి, బి.శంకర్ రెడ్డి, మగ్గాల భాస్కర్, ఫజులుల్లాలు పాల్గొన్నారు.

టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి : ఆర్‌జెవి

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

టిడిపి అధికారంలోకి వస్తేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ పేర్కొన్నారు. బూత్ ఇన్‌ఛార్జిలు సూగురి గుర్రప్ప, విజయ్ కుమార్ కలసి నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని వివరించారు. ఈ సందర్భంగా ఆర్‌జె.వెంకటేష్ మాట్లాడుతూ టిడిపి చేపట్టిన బాబు ష్యూరిటీభవిష్యత్ గ్యారెంటీతో రాష్ట్ర ప్రజలకు అనేక ప్రయోజనాలు ఉన్నాయని అన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే ప్రతి కుటుంబంలో చదువుకునే పిల్లలకు సంవత్సరానికి రూ.15వేలు, 18 సంవత్సరాలు పైబడిన మహిళలకి ఒక్కొక్కరికి రూ.20వేలు చొప్పున ఐదు సంవత్సరాలు అందిస్తారని చెప్పారు. సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఆర్‌టిసి బస్సులో ఉచిత ప్రయాణాన్ని కల్పిస్తారని తెలిపారు. రైతులకు పెట్టుబడి సాయం కింద ప్రతి సంవత్సరం రూ.20వేలు అందిస్తారని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి కోసం జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్, చంద్రబాబు నాయుడుతో కలిసి నిరుద్యోగ సమస్య తీర్చడానికి నడుం బిగించారని త్వరలో ఉమ్మడి మేనిఫెస్టో ప్రకటిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో విజయ్‌కుమార్, జంగిటి గుర్రప్ప, రమణ, ముత్తుకూరు చంద్రశేఖర్, చిన్నప్ప, ఆచారి శ్రీరాములు పాల్గొన్నారు.



రైల్వేకోడూరు : విజేతగా నిలిచి బాలికల కబడ్డీ జట్టు

జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన ఎస్‌వి విద్యార్థులు

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన కబడ్డీ పోటీల్లో నియోజకవర్గస్థాయిలో ఎస్‌వి జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచి జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక య్యారని కళాశాల ప్రిన్సిపల్ ఎస్‌ఎన్ శ్రీనివాసులు తెలిపారు. జిల్లాస్థాయికి ఎంపికైన విద్యార్థులను కళాశాల డైరెక్టర్ వసుంధర, ఫిజికల్ డైరెక్టర్ పుల్లారావు, అధ్యాపక బృందం విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. **బి.కొత్తకోట :** ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీల్లో భాగంగా బి.కొత్తకోట నగర పంచాయతీ, తాకాటంవారిపల్లి సచివాలయం పరిధిలో కబడ్డీ జట్టు ప్రతిభ కనబరి చింది. సచివాలయం వెల్ఫేర్ మౌలా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలలో తంబళ్లపల్లి నియోజకవర్గం స్థాయిలో సత్తాచాటి విజేతగా నిలిచింది.ఈ పోటీలలో క్రీడాకారులు అద్భుతమైన ఆట తీరును కనబరిచారు. సచివాలయం తరపున ఆ జట్టుకు సచివాలయం కన్వీనర్ జి.చాంద్ బాషా, వైసిపి నాయకులు జనార్ధన్, సాధిక్‌లు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ తాకటంవారిపల్లి కబడ్డీ టీం నియోజకవర్గ స్థాయిలో ప్రతిభ కనపరచడం శుభ పరిణామమన్నారు.



నిరసన తెలుపుతున్న పెన్షనర్ల సంఘం నాయకులు


11వ పిఆర్‌సి బకాయిలు వెంటనే చెల్లించాలి

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

11వ పిఆర్‌సి అరియర్స్‌ను వెంటనే చెల్లించాలని ప్రభుత్వ పెన్షనర్ల సంఘం అధ్యక్షులు విశ్వనాధయ్య పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాటా డుతూ 11వ పిఆర్‌సిలో జనవరి 2022 నుంచి తగ్గించిన అడిషనల్ క్యాంటీన్‌ను తిరిగి యధావిధిగా కొనసాగించాలని అన్నారు. 70 సంవత్సరాలు పైబడిన వారికి 10 శాతం 70 సంవత్సరాలు నిండిన వారికి 15 తిరిగి పునరుద్ధరించ వలసిందిగా కోరారు.. పెండింగ్‌లో ఉన్న డిఆర్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని , హెల్త్ కార్డు ద్వారా అన్ని వ్యాధులకు అన్ని గుర్తింపు పొందిన ఆస్పత్రుల్లో వైద్యం అందించాలని, మెడికల్ రియంబర్స్మెంట్ పరిధి రెండు లక్షల నుండి రూ.5 లక్షల వరకు పెంచాలని డిమాండ్ చేశారు.తమ న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించేంత వరకు ఆందోళన కొనసాగిస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రిటైర్డ్ ఎంఈఓ సెల్వ రాజు వెంకటరమణ కార్యదర్శి రామకృష్ణయ్య కోశాధికారి రామచంద్రయ్య, సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

ఓటుతోనే దేశ భవిష్యత్తు

ప్రజాశక్తి-పీలేరు



పీలేరు : సత్కారం అందుకున్న సీనియర్ ఓటర్లతో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్

ప్రజా సంక్షేమం, దేశ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రతి ఓటరూ తన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని పీలేరు నియోజకవర్గం ఓటరు నమోదు అధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గోపాలకృష్ణ తెలిపారు. 14వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని పీలేరు తహశీల్దారు కార్యాలయం ఆవరణంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులతో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి మానవహారంగా ఏర్పడి ఓటు హక్కును సద్వినియోగం చేసుకుంటామంటూ ప్రమాణం చేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ ధనుం జయులు, ఎంపిడిఒ డాక్టర్ మురళీమోహన్‌రెడ్డి, ఎంఇఒ లోకేశ్వర్‌రెడ్డి, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నటరాజన్, మండల వైస్ ఎంపిపి నెల్లూరు వెంకటాచలపతి, డిటి సుబ్రమణ్యం, ఎఎస్‌ఒ రామ్మోహన్, బిఎల్‌ఒలు, విద్యార్థులు పాల్గొన్నారు. **బి కొత్తకోట :** మండల పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటరు దినోత్సవాన్ని జరుపుకున్నారు. 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువత ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. అనంతరం సీనియర్ ఓటర్లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తహశీల్దార్ రఫీఅహ్మద్, కమిషనర్ పి.ఆర్ మనోహర్, ఎంఇఒ రెడ్డి శేఖర్, నగర పంచాయతీ ఆర్.ఐ శ్రీనివాసులు, ఎఎస్‌ఐ బొజ్జ నాయక్, ఆర్.ఐ బాలాజీ, కానిస్టేబుల్ శేఖర్, నగర పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ కిరణ్ కుమార్, పాల్గొన్నారు. **గాలివీడు :** భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు 18 సంవత్సరాలు వయస్సు నిండిన ప్రతి ఒక్క భారతీయ పౌరుడు పౌరురాలు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ దైవాదీనంపేర్కొన్నారు. 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా బస్టాండ్ నుంచి గేట్ వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో డిటి.తిమ్మారెడ్డి, ఆర్ఐ బాలాజీ, విఆర్‌ఒలు రవీంద్రారెడ్డి, వెంకటేశ్వర్లు, అల్లాబకాష్, నరేంద్ర, ఉపాధ్యాయులు రమణయ్య, గంగయ్య, వెంకటయ్య, రెడ్డప్ప, బిఎల్‌ఒలు పాల్గొన్నారు. **వీరబల్లి :** 18 ఏళ్లు నిండిన యువతి యువ కులు ఓటు నమోదు చేసుకోవాలని ఎంపిపి రాజేంద్రనాథ్‌రెడ్డి, జూనియం కళాశాల ప్రిన్సిపల్ రఘురామయ్య పేర్కొన్నారు. మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్-2 పిఒ రఘురామయ్య ఆధ్వర్యంలో ఎన్‌ఎస్‌ఎస్ స్పెషల్ క్యాంపు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మండల ఎంపిపి హాజరయ్యారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్-1 పిఒ శ్యామసుందర్ రెడ్డి, భాస్కర్ రాధాకృష్ణ, రమేష్ రాజు, ప్రసాద్ చంద్రశేఖర్‌రెడ్డి వాలంటీర్లు పాల్గొన్నారు. **పుల్లంపేట :** మండల కేంద్రంలో సభా సంస్థల ఆవరణలో గురువారం ఎపి జెఎసి చైర్మన్, తహశీల్దార్ నరసింహకుమార్ ఆధ్వర్యంలో 14వ ఓటరు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాల నిండిన యువత ఓటరుగా ఓటు నమోదు చేసుకొని ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఎస్‌బివిడి సభ విద్యార్థులతో స్థానిక బస్టాండ్ కూడలిలో మానవహారంగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో 60 ఏళ్లు పైబడిన వయోవృద్ధులని ఓటర్ దినోత్సవం సందర్భంగా సన్మానించారు. కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్, స్థానిక సర్పంచ్ ఆకేపాటి శ్రీనివాసులు రెడ్డి, సభ సంస్థల కరస్పాండెంట్ నూకల శ్రీరాములు, ప్రిన్సిపల్ బాలాజీ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. **లక్కిరెడ్డిపల్లి :** స్థానిక శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవంను ఎన్. ఎస్.ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ రామమోహన్ రెడ్డి మాట్లాడుతూ ఓటుతోనే రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి సాధ్యమని ఓటు వజ్రాయుధం లాంటిదని తెలిపారు. **పెద్దమండ్యం :** మండలంలో జాతీయ ఓటరు దినోత్సవ సందర్భంగా కలిచెర్ల పెద్దమండెం, జడ్‌పి హైస్కూల్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఓటరు దినోత్సవ సందర్భంగా పురవీధుల్లో ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. కార్డులతో ఓటు హక్కు విలువను గూర్చి నినాదాలు చేశారు, పెద్దమండ్యం బస్టాండ్‌లో , మోడల్‌స్కూల్ విద్యార్థులు కలిచెర్ల బస్టాండులో, జూనియర్ కళాశాల విద్యార్థులు మానవహారం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ ఓటుపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ రవి నాయక్, ఆర్ఐ రమేష్, ఎంఇఒలు , మనోహర్, గాజుల రామకృష్ణ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రామానుజన్ నాయక్, కలిచెర్ల స్కూల్ హెచ్‌ఎం రామచంద్ర, జూనియర్ కాలేజ్ లెక్చరర్ లు రవీంద్ర, వెంకట నరసయ్య, ముస్తఫా, విఆర్‌ఒలు, నవాజ్, శ్రీనివాసులు నాయుడు, శ్రీరాములు శివ శంకర విద్యార్థులు పాల్గొన్నారు.



పెద్దమండ్యం : ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

'రా..కదలిరా సభను విజయవంతం చేద్దాం'



నిమ్మనపల్లిలో పర్యటిస్తున్న దొమ్మలపాటి రమేష్

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

ఈ నెల 27న పీలేరులో జరగబోవు రా కదలి రా... బహిరంగ సభను విజయవంతం చేద్దామని మదనపల్లి మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌ఛార్జి దొమ్మలపాటి రమేష్ కార్యకర్తలకు, నాయకులకు, ప్రజలకు పిలుపునిచ్చారు. నియోజకవర్గ పరిధిలోని నిమ్మనపల్లి ,రామసముద్రం, మదనపల్లి రూరల్ మండలాలలో గురువారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి పాలనలో రాష్ట్రం అధోగతి పాలయిందన్నారు. పరిమితికి మించి అప్పులు చేస్తూ రాష్ట్రాన్ని అప్పులు పాలు చేశారని, రాష్ట్రం అభివృద్ధిలో 20 సంవత్సరాలు వెనక్కి వెళ్లిందని తెలిపారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడానికి, వైసిపి అరాచక పాలనను ప్రజలకు వివరించడానికి ప్రతి ఒక్కరూ టిడిపి చేపట్టిన రా కదలిరా కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ ఉమ్మడి ప్రభుత్వం తప్పకుండా అధికారంలోకి వస్తుందని అన్నారు. కార్యక్రమంలో నిమ్మనపల్లి మండల అధ్యక్షులు పుర్రా వెంకట రమణ, మదనపల్లి మండల అధ్యక్షులు దేవరింటి శ్రీనివాసులు, రామసముద్రం మండల అధ్యక్షులు విజయకుమార్ గౌడ్, మదనపల్లి పట్టణ అధ్యక్షులు జోలేపాలెం భవాని ప్రసాద్ పాల్గొన్నారు. **ములకలచెరువు :** త్వరలో జరిగే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని మండల టిడిపి కన్వీనర్ పాలగిరి సిద్ధ అన్నారు. మొలకలచెరువు మండలం, పాత మొలకలచెరువులో నాయకులు, కార్యకర్తల సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్ధ మాట్లాడుతూ శని వారం పీలేరులో జరిగే రా కదలిరా బహిరంగ సభకు నియోజక వర్గం లోని టిడిపి నాయ కులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని విజయ వంతం చేయాలని పిలుపు నిచ్చారు. అంతే కాకుండా రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబుతోనే సాధ్యమని పేర్కొన్నారు. ప్రజారంజక పాలన కోసం ప్రతి ఒక్కరూ టిడిపికి అండగా నిలిచి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకోవాలని కోరారు.సమావేశంలో నాయకులు వెంకటస్వామి, మాజీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కట్టా హరి, రామాంజులు, చెన్నక్రిష్ణ, కేశవులు, రమణ, జహీర్, శివన్న, శ్రీనివాసులు, రసూల రెడ్డెప్ప పాల్గొన్నారు.

పొదుపు సంఘాలకు వరం వైఎస్ఆర్ ఆసరా

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి



పొదుపు సంఘాలకు మెగా చెక్కును అందిస్తున్న శ్రీకాంత్‌రెడ్డి

వైఎస్‌ఆర్ ఆసరా పథకం పొదుపు సంఘాల మహిళలకు వరం లాంటిదని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం లక్కిరెడ్డిపల్లె మండలంలో జరిగిన వైఎస్‌ఆర్ ఆసరా సదస్సులో ముఖ్య అతిథిగా శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఎన్నికల సమయానికి కున్న డ్వాక్రా రుణాలను నాలుగువిడతలుగా మాఫీ చేస్తామని చెప్పి నేటితో సంపూర్ణంగా ఆ హామీని నెరవేర్చారని అన్నారు. మండలంలో వైఎస్‌ఆర్ నాల్గవ విడత క్రింద 436 సంఘాలకు రూ 3.07 కోట్లు లబ్ధి చేకూరిందన్నారు. వేల కోట్ల రూపాయలను నేరుగా ప్రజల ఖాతాలలో జగన్ ప్రభుత్వం జమ చేయడం చరిత్రాత్మకమని తెలిపారు. అమ్మఒడి, చేయూత, ఆసరా విద్యాదీవెన, వసతి దీవెన తదితర పథకాలును అమలు చేశారన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలతో అక్క, చెల్లెమ్మలు స్వశక్తితో ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. స్వయం ఉపాధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లె ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి, మాజీ ఎంపిపి అంబాబత్తిన రెడ్డయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ కర్ణప్ప విశ్వనాథరెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు సయ్యద్‌అమీర్, సమరసింహారెడ్డి, నాగలక్షుమమ్మ, వైసిపి యువనాయకులు గజేంద్రారెడ్డి, వ్యవసాయ శాఖ జిల్లా సలహా మండలి సభ్యులు రవీరాజు, గంగమ్మ ఆలయ చైర్మన్ నరసింహారెడ్డి, సర్పంచ్‌లు వెంకటనారాయణరెడ్డి, రమణయ్య పాల్గొన్నారు.

రైతురాజ్యం సిఎం జగన్‌కే సాధ్యం : ఎమ్మెల్యే



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

ఆంధ్ర రాష్ట్రంలో రైతు రాజ్యాన్ని నెలకొల్పడం ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డికే సాధ్యమని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డిలు పేర్కొన్నారు. గురువారం ఎంపిడిఒ కార్యాలయ ఆవరణంలో డికెటి పట్టాలు లబ్ధిదారులకు శాశ్వత భూహక్కు కల్పిస్తూ పత్రాలు పంపిణీ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్‌రెడ్డి రాష్ట్రంలో రైతే దేశానికి వెన్నెముక అన్న నానుడిని నిజం చేస్తూ వ్యవసాయానికి పెద్ద పీట వేశారని అన్నారు.ఉచిత విద్యుత్, రుణమాఫీ తో పాటు పలు రకాల సబ్సిడీలు అందజేసి రైతు బాంధవ్యుడుగా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వ్యవసాయ రంగానికి ప్రత్యేక చొరవ చూపి రైతులకు అందుబాటులోకి రైతు భరోసా కేంద్రాలు పెట్టి విత్తనాలు, సబ్సిడీ ఎరువులు, అందచేస్తున్న గణత ముఖ్యమంత్రి దే అన్నారు. మండలంలో2,439 మంది రైతులకు 4,143 డికెటి భూములకు శాశ్వత హక్కు కల్పిస్తూ ధ్రువపత్రాలు పంపిణీ చేశారు. ఇప్పటికే నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చెందడానికి గతంలో ప్రజలు ఇచ్చిన మెజారిటీతో నే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టిలో తంబళ్లపల్లి నిలిచిపోయిందన్నారు. రానన్న ఎన్నికల్లో కూడా మరో మారు ప్రతి ఒక్కరూ సిఎం జగన్‌ను ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ సురేంద్రనాథ్, తహశీల్దార్ శ్రీనివాసులు, ఎంపిడిఒ సురేంద్రనాథ్, ఎంఇఒ త్యాగరాజు, ఎంపిపి అనసూయమ్మ, మల్లయ్య కొండ చైర్మన్ మల్ రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

పాఠశాలలో మౌలిక వసతులపై హర్షం

ప్రజాశక్తి-గాలివీడు

మండలంలోని బాలికల ఉన్నత పాఠశాల మౌళిక వసతులు బాగున్నాయని ఆడిటర్ జ్ఞానేందర్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. గురువారం పాఠశాలను తరగతి గదులు, రికార్డులను, కుళాయిలు, మరుగుదొడ్లను పరిశీలించారు. 636 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలను క్రమశిక్షణ కలిగి పాఠశాల చూడడానికి సంతోషంగా ఉందన్నారు. మండలంలో ఆవుల శెట్టివారిపల్లి ప్రాథమిక పాఠశాల, ఉర్దూ ఉన్నత పాఠశాల, ఎగువ గుటివీడు ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాలను ఆడిట్ చేసినట్లు తెలిపారు. అన్ని విషయాలలో బాలికల ఉన్నత పాఠశాల ప్రథమ స్థానంలో నిలిచిందని సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు దుర్గేశ్వరరాజు,స్కూల్ కమిటీ చైర్‌పర్సన్ లక్ష్మిప్రసన్న పాల్గొన్నారు.



రాగి జావను రుచి చూస్తున్న జ్ఞానేందర్‌రెడ్డి



చెత్తను తొలగిస్తున్న ఎంపిడిఒ మల్లీశ్వరి

పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

ప్రజాశక్తి-వీరబల్లి

పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శిని ఎంపిడిఒ మల్లీశ్వరి పేర్కొన్నారు. గురువారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ కార్యాలయాలు శుభ్రంగా ఉంచుకోవాలని ఆయన అన్నారు. ఎంపిడిఒ మల్లేశ్వరి మాట్లాడుతూ గ్రామ సచివాల యాల పరిధిలో పారిశుధ్య కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆమె అన్నారు. కార్యక్రమంలో ఆర్డబ్ల్యుఎస్ కృష్ణయ్య, వెలుగు ఖాదర్‌వలి, ఇఒపిఆర్‌డి రామచంద్రారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, మండల సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి నీరు అందించడమే లక్ష్యం : ఎంపిపి

ప్రజాశక్తి-కలకడ

జనజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి సంబంధించిన లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని ఎంపిపి శ్రీదేవి రవికుమార్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని గంగాపురం పంచాయతీ కత్తి వారి పల్లి గ్రామం నందు వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని నిరవ్హించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని అన్నారు. అని కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్యశ్రీ కార్డు ద్వారా 25 లక్షల వరకు ఆరోగ్యశ్రీ వర్తిస్తుందని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలపై ప్రతి ఒక్కరూ అవగాహనకలిగి ఉండాలని సూచించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రజా సంక్షేమానికి కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ పరమేశ్వర్ రెడ్డి, ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ మనోహర్‌గౌడ పాల్గొన్నారు.

క్రైం కార్నర్

ఎర్రచందనం కూలీ అరెస్టు

ప్రజాశక్తి-రామాపురం

రాయచోటి రేంజ్ అధికారి కె. స్ఫూర్తి ఆదేశాల మేరకు బుధవారం, గురువారాల్లో కొర్తి మడుగు బీటు పరిధిలో అటవీ సిబ్బంది కూబింగ్ నిర్వహిస్తుండగా సుమారు పది మంది ఎర్రచందనం చెట్లు నరుకుతుండగా దాడి చేశారు. వారిలో ఒకరిని అదుపులోకి తీసుకొనగా మిగిలిన వారు పరారయ్యారు. పట్టుబడిన వ్యక్తి తమిళనాడుకు చెందిన సోక్కాకొలైగా గుర్తించారు. 20 కిలో దుంగలు, గొడ్డలని స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ.9,343 విలువ ఉంటుందని అటవీ శాఖాధికారులు పేర్కొన్నారు.

ముగ్గురు పేకాట రాయుళ్లు..

ప్రజాశక్తి-గాలివీడు

మండలంలోని గొరాన్ చెరువు పంచాయతీ పెద్దపల్లి గుట్టమీద పేకాట ఆడుతున్న ముగ్గురిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి రెండు ద్విచక్ర వాహనాలను, పేకముక్కలను స్వాధీనం చేసుకున్నట్లు ఎఎస్‌ఐ అంజిరెడ్డి పేర్కొన్నారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

ప్రజాశక్తి-బి.కొత్తకోట

అక్రమంగా కర్ణాటక మద్యం తరలిస్తున్న నిందితులను పిటిఎం పోలీసులు అరెస్టు చేశారు. ఎస్‌ఐ రవీందర్ తెలిపిన వివరాల మేరకు..బుధవారం రాత్రి అక్రమ మద్యం తరలింపుపై అందిన ముందస్తు సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించామన్నారు. ఈ నేపథ్యంలో పిటియం మండలం, అంకాల మడుగు చెక్‌పోస్ట్ వద్ద సుమారు 20 కేసుల కర్ణాటక మద్యం, ఒక ఇండిగో కారును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మద్యం తరలిస్తున్న పిటిఎంకు చెందిన టి.రాజేష్, కె.అబ్దుల్‌బాషాలను అదుపులోకి తీసుకొని, కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు.

భార్య గొంతు కోసిన భర్త

ప్రజాశక్తి-నిమ్మనపల్లె

వ్యసనాలకు బానిసైన భర్త తాను మద్యం తాగేందుకు భార్య డబ్బులు ఇవ్వకపోవడంతో ఆమెపై పైశాచికంగా దాడి చేసి బ్లేడుతో గొంతు కోసిన సంఘటన గురువారం నిమ్మనపల్లె మండలంలో జరిగింది. పోలీసుల వివరాల మేరకు..వెంగంవారిపల్లె పంచాయతీ చిన్నల్లవారిపల్లెకు చెందిన ఉమామహేశ్వర్‌రెడ్డి వ్యసనాలకు బానిసై మద్యానికి అలవాటుపడ్డారన్నారు. ఈ క్రమంలో భర్త కుటుంబాన్ని పట్టించుకోకపోవడంతో భార్య అమృత(35) తన ఇద్దరు పిల్లలతో కలిసి పుట్టింటికి వెళ్ళిపోయిందని తెలిపారు. పెద్ద మనుషులతో పంచాయతీ చేసి నెలరోజుల క్రితం భార్యాపిల్లలను ఇంటికి తీసుకోచ్చాడని అన్నారు. అయినా ఉమామహేశ్వర్‌రెడ్డిలో మార్పు రాకపోగా, కుటుంబానికి ఆసరాగా ఉన్న అరెకరం పొలం, ఓ పాడావును వ్యసనాల కోసం అమ్మేశాడ భరిస్తూ వస్తూ అమృత కుటుంబాన్ని నెట్టుకొస్తున్నట్లు తెలిపారు. గురువారం ఉమామహేశ్వర్‌రెడ్డి భార్య అమృతతో మద్యానికి డబ్బు ఇవ్వాలంటూ గొడవ పడ్డారని తెలిపారు. ఆమె పట్టించుకోకుండా తమ పాడియావు వద్ద పాలు పితుకుతుండగా, ఒక్కసారిగా ఆమెపై బ్లేడుతో దాడి చేసి, గొంతు పై కోసి హత్యాయత్నానికి పాల్పడ్డాడని తెలిపారు. వెంటనే గమనించిన స్థానికులు బాధితురాలిని 108 అంబులెన్స్ వాహనంలో మదనపల్లె ప్రభుత్వ జిల్లా ఆస్పత్రికి తరలించారని చెప్పారు. చికిత్సల అనంతరం ఆమెకు ప్రాణాపాయం తప్పిందన్నారు. బాధితురాలు బత్తల అమృత ఫిర్యాదు మేరకు నిమ్మనపల్లె పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ డి. రమేష్ బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఆటో ఢీకొని యువకుడికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-నిమ్మనపల్లె

ఆటో ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో యువకుడు తీవ్రంగా గాయపడిన సంఘటన బుధవారం రాత్రి నిమ్మనపల్లి మండలంలో జరిగింది. పోలీసుల వివరాల మేరకు..మదనపల్లి మండలం సిటిఎం పంచాయతీ దయాలోల్లపల్లికు చెందిన ఉమాపతి వ్యక్తిగత పనులపై బుధవారం సాయంత్రం నిమ్మనపల్లెలోని బంధువుల ఇంటికి వచ్చాడని,. తిరిగి రాత్రి ద్విచక్ర వాహనంలో స్వగ్రామానికి వచ్చేందుకు మదనపల్లికి వస్తుండగా మార్గమధ్యంలోని రెడ్డివారిపల్లె వద్ద ఎదురుగా వచ్చిన ఆటో ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్నట్లు తెలిపారు. ప్రమాదంలో ఉమాపతి తీవ్రంగా గాయపడగ గమనించిన స్థానికులు మదనపల్లి ప్రభుత్వ జిల్లా ఆస్పత్రికి తరలించినట్లు పేర్కొన్నారు. చికిత్సల అనంతరం అతని పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం స్థానిక వైద్యులు తిరుపతికి రెఫర్ చేసినట్లు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

పాలిటెక్నిక్ విద్యార్థిని ఆత్మహత్య

ప్రజాశక్తి-కలికిరి

హార్టికల్చర్ పాలిటెక్నిక్ కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థిని ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన గురువారం కలికిరిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. కార్వేటినగరం మండలం, ఈదురు వారి పల్లికి చెందిన పెయింటర్ వెంకటేష్ కుమార్తె పవిత్ర అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గం, కలికిరి వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో సెకండ్ ఇయర్ అగ్రికల్చర్ చదువుతున్నట్లు తెలిపారు. పరీక్షల్లో మూడు సబ్జెక్టులు ఫెయిల్ అయినందున మనస్తాపనతో హాస్టల్ గదిలో ఉరి వేసుకుని మృతి చెందిందన్నారు. సహచర విద్యార్థులు గుర్తించి కళాశాల ప్రిన్సిపల్‌కు సమాచారం అందించారని అన్నారు. ప్రిన్సిపాల్ సమాచారం ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎఎస్‌ఐ మధుసూదనాచారి తెలిపారు. మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం కలికిరి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు.ఈ ఘటనపై పూర్తిస్థాయితో విచారణ చేపడతామని తెలిపారు.